క్లుప్తంగా

అధికారం కోసం కూటమి బరితెగింపు


సమావేశంలో మాట్లాడుతున్న ఆరే అజయ్‌కుమార్

తిరుపతి కల్చరల్: స్వలాభాపేక్ష, వెన్నుపోటు రాజకీయాలు నడుపుతూ నమ్మించి మోసం చేసే దగాకోరు కూటమి నేతలు మరింత బరితెగిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరె అజయ్ కుమార్, పసుపులేటి సురేష్ ధ్వజమెత్తారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఎక్కడ అభివృద్ధి జరిగినా వక్రబుద్ధితో వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. అధికార దాహంతో రలిగిపోతూ తిరుపతిలో జరిగిన అభివృద్ధిపై, ప్రజా సంక్షేమానికి కృషి చేసిన టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం అని, విస్తారంగా రోడ్లు వేస్తే టీడీఆర్ బాండ్ల స్కాం అని అభివృద్ధిపై అభాండాలు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మంచితనం, వారు చేసిన అభివృద్ధిని కళ్లారా చూసి ప్రజలంతా కొనియాడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఏంచేస్తారో చెప్పి ఓట్లు అడిగితే మంచిదని కూటమి నేతలకు వారు హితవు పలికారు. లేకుంటే ప్రజా చీత్కారానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం నేతలు కార్తీక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సువర్ణకు డాక్టరేట్


అన్నపురెడ్డి సువర్ణ

తిరుపతి సిటీ: ఎస్వీయూ జంతుశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అన్నపురెడ్డి సువర్ణకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె ఆచార్య కిషోర్ పర్యవేక్షణలో న్యూరోప్రొటెక్టివ్ ప్రాపర్టీస్ ఆఫ్ సీవిడ్ ఆన్ డయాబెటిస్ ఇండ్యూస్డ్ ఆల్బినో ర్యాట్స్ అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

అలరించిన నృత్య రూపకం

చంద్రగిరి(తిరుచానూరు): శ్రీరామనవమి పండుగ నేపథ్యంలో తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీరామచంద్రుడి జీవిత చరిత్ర నాట్య రూపకం, గాత్ర కచేరీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన శ్రీనివాసరావు, ధనశ్రీ బృందం ఆధ్వర్యంలో భరత కళాక్షేత్రం సంయుక్తంగా కళాకారులు నిర్వహించిన భరత నాట్యం విశేషంగా ఆకట్టుకుంది. శ్రీరామచంద్రుడి జననం నుంచి ఆయన పట్టాభిషేకం వరకు జరిగిన ఘట్టాలను 50 మంది చిన్నారులు భరత నాట్యం రూపంలో ప్రేక్షకులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. అదే విధంగా శ్రీసీతా రామచంద్రుల చరిత్రను గాత్ర కచేరీతో అలరించారు. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను ఏట. ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జన నీరాజనం

ప్రచారంలో దప్పు కళాకారుల ప్రదర్శన


తిరుపతిలో అభినయ్‌రెడ్డి గెలుపు కోసం అశేష జనవాహిని ప్రచారం



వైఎస్సార్ సీపీ ప్రచారంలో భాగంగా అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి


గజమాలతో స్వాగత సత్కారం


హారతులు పడుతున్న మహిళలు

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఈ నెల 25 వరకు అవకాశం
- తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే ప్రవేశం
- ఈ నెల 25 నాటికి 25 ఏళ్లు నిండిన వారు మాత్రమే నామినేషన్‌కు అర్హులు
- గుర్తింపు లేని పార్టీలకు 10 మందితో ప్రపోజల్స్ ఉండాలి
- చంద్రగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న చంద్రగిరి నియోజకవర్గ ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను గురువారం నుంచి స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి తెలిపారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని రిటర్నింగ్ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి ఆర్డీఓ కార్యలయంలో మాత్రమే నామినేషన్లను అందించాల్సి ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, ఆదివారం ఎలాంటి నామినేషన్లు తీసుకోమన్నారు. నామినేషన్ల అప్లికేషన్లు, అఫిడవిట్‌కు సంబంధించిన వాటిపై అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు రిటర్నింగ్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, తహసీల్దార్, ఇద్దరు ఏఎస్‌ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే ప్రవేశం

నామినేషన్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. ఆర్‌ఓ కార్యాలయం వద్ద 100 మీటర్లలోపు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అవకాశం ఉందన్నారు. నామినేషన్లను స్వీకరించేందుకు ఆర్‌ఓ చాంబర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని, కేవలం నగదు మాత్రమే స్వీకరిస్తామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి ముందు రోజే బ్యాంక్ అకౌంట్‌ను తప్పనిసరిగా ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. గతంలో సమర్పించిన నామినేషన్, అఫిడవిట్ నమూనాలు పూర్తిగా మారిపోయాయని, కొత్త ఫార్మాట్‌లో వచ్చిన నామినేషన్ పత్రం, అఫిడవిట్‌ను మాత్రమే అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

25 ఏళ్లు నిండాలి...

అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి ఈ నెల 25వ తేదీ నాటికి 25 ఏళ్లు నిండిన వారు మాత్రమే పోటీ చేసేందుకు అర్హులని ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. తప్పనిసరిగా రాష్ట్రంలో ఎక్కడైనా ఓటరుగా నమోదై ఉండాలన్నారు. గుర్తింపు ఉన్న పార్టీల అభ్యర్థికి ఒకరు ప్రపోజల్‌గా ఉంటే సరిపోతుందని, గుర్తింపు లేని పార్టీ అభ్యర్థికి మాత్రం 10 మంది ప్రపోజల్స్‌గా ఉండాల్సి ఉంటుందన్నారు. నామినేషన్స్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఆర్‌ఓ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలని సూచించారు.





నామినేషన్లు స్వీకరించేందుకు ఆర్‌ఓ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు, హెల్ప్‌డెస్క్

జగనన్న పాలనలోనే బలిజలకు ఉన్నత స్థానం


నీలం బాలాజీని సత్కరిస్తున్న మునిరామిరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే బలిజలకు ఉన్నత స్థానం లభించిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బలిజ నేత నీలం బాలాజీ అన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా బుధవారం కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి ఆధ్వర్యంలో నీలం బాలాజీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఏళ్ల తరబడి టీడీపీలో ఉండి జెండా మోస్తే కనీస గుర్తింపు లభించలేదని, వైఎస్ఆర్ సీపీలో బలిజలకు ఉన్నత స్థానం కల్పించారని నీలం బాలాజీ సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ మొదటి డిప్యూటీ మేయర్ బలిజ కులానికి చెందిన ముద్రనారాయణకు కేటాయించడంలోనే బలిజలపై ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి ఉన్న అభిమానం తెలుస్తుందన్నారు. టీడీపీలో ఉండి బలిజ భవనం కోసం ఎంత ప్రయత్నం చేసినా పట్టించుకోలేదన్నారు. అదే కరుణాకరన్నతో బలిజ భవనం కావాలని అడగగానే వెంటనే చర్యలు తీసుకున్న గొప్ప నాయకుడు అన్నారు. తిరుపతిలో బలిజలకు ఉన్నత స్థానం, ఉన్నత పదవులు కల్పించినంతగా రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. తిరుపతి బలిజలంతా భూమన కుటుంబానికి రుణపడి ఉంటామని, రానున్న ఎన్నికల్లో అభినయ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుని రుణం తీర్చుకుంటామని చెప్పారు. వెంకటేష్‌రాయల్, విడగొట్టి రమణ, లింగరం రమేష్, బాల పాల్గొన్నారు.

సమాజ హిత సారథులు జర్నలిస్టులు


ప్రెస్‌క్లబ్‌లో శ్వేత డైరెక్టర్ భూమన్‌ను సత్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టులు

తిరుపతి కల్చరల్: నిజానికి దిక్సూచిగా నిలిచి వాస్తవాలను జన బాహుళ్యానికి అందిస్తూ సమాజ హితాన్ని కోరే సారథులు జర్నలిస్టులని రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షుడు, శ్వేత డైరెక్టర్ భూమన్ పిలుపు నిచ్చారు. శ్రీరామ నవమి నాడు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్షరానికి అభిషేకం పేరిట బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టుల సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మీడియా రంగంలో పరిశోధనాత్మక జర్నలిజం కనుమరుగవుతోందని, ఒక సంఘటనను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి వార్తలు రాసే విధానం కూడా లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే సమాచారాన్ని సేకరించి వార్తలుగా అందించే విధానం ఎక్కువైందన్నారు. జర్నలిజం విలువలు కాపాడాల్సిన బాధ్యత సీనియర్ జర్నలిస్టులపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెడ్డిప్రసాద్, చిరంజీవి జర్నలిస్టులపై జానపద గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు 20 మందిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ధనాశి ఉషారాణి, రాళ్లపల్లి రజని, జిల్లా ప్రతినిధులు హేమమాలిని, మహేశ్వరి, జి.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 8 నుంచి 9 గంటల ఊంజల్ మండపంలో శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. శ్రీరామ నవమి పర్వదినం కావడంతో ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. వేలాది మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణులను దర్శించుకున్నారు. స్వామివారి దర్శనారంతరం భక్తులకు శ్రీవారి సేవకులు పానకం, వడపప్పు ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు పెద్దజీయర్ స్వామివారి మఠం నుంచి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొచ్చిన విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవమూర్తులకు సమర్పించారు. తర్వాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్ సేవ, అనంతరం ఉత్సవమూర్తులను వాహన మండపానికి వేంచేపు చేశారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.




హనుమంత వాహనంపై శ్రీకోదండరామస్వామి, వాహనసేవలో కళాకారుల కోలాటం

శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శం

తిరుపతి ఎడ్యుకేషన్: శ్రీరామచంద్రుని జీవితం అందరికి ఆదర్శ ప్రాయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ తెలిపారు. తిరుపతి న్యూఇందిరానగర్‌లోని ఆపస్ ఉపాధ్యాయుల సేవా కేంద్రంలో బుధవారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికులకు పానకం, వడపప్పును ప్రసాదంగా పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం యుగయుగాలకు ఆదర్శమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమోత్తంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, సహాధ్యక్షుడు డాక్టర్ దేవరాజులు, నాయకులు వెంకటేశ్వర్లు, దాము ప్రసాద్‌రాజు, సుభాష్ చంద్రదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

తిరుపతి కల్చరల్: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో నాలుగు కాళ్ల మండపం వద్ద నున్న ఆంజనేయ స్వామివారి ఆలయంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్ద భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సురేష్ స్వామి, గుండాల గోపినాథ్‌రెడ్డి, పద్మనాభన్, తిరుపాల్‌ఆచారి, ఆది గురుస్వామి, మోహన్‌రెడ్డి, మురళి, దీపక్, కోటేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి, మునిరత్నం ఆచారి పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

శ్రీరామ నవమిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షుడు మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో మెటర్నిటీ ఆసుపత్రి వద్ద 350 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి కార్యదర్శి భాస్కర్, కోశాధికారి చక్రపాణి, సభ్యులు ఈశ్వరయ్య, రోహిత్, కుమార్, జ్ఞానేశ్వర్, రామారావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం

తిరుపతి కల్చరల్: సంజయ్ గాంధీ కాలనీలో వెలిసిన శ్రీకోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్సవమూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై శ్రీసీతారాముల కల్యాణోత్సవం వేడుకగా చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం స్వామివారి ప్రసాదాలు పంచిపెట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్పొరేటర్ మునిరామిరెడ్డి, ఆలయ చైర్మన్ రవిచంద్ర, ఆలయ ధర్మకర్త మునిసుబ్రమణ్యం, ఆదం సుధాకర్‌రెడ్డి, సుబ్బు రాయల్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చోటా ఖాసీం సాహెబ్ పాల్గొన్నారు.

సాయిబాబాకు వెండి సామగ్రి బహూకరణ

తిరుపతి కల్చరల్: కొంకా వీధిలోని శ్రీషిరిడీ సాయి బాబా మందిరంలోని సాయినాథునికి భక్తులు శ్రీరామ నవమిని పురస్కరించుకొని వెండి పంచ హారతి పళ్లెం, వెండి పాద పీఠం బహూకరించారు. నాథముని వీధికి చెందిన సుధాకర్, సాయి రోహిణి 680 గ్రాముల పంచ హారతి పళ్లెం, ఎంకే నాయుడు కాలనీకి చెందిన కె.పురుషోత్తం 1797 గ్రాములు బరువు గల వెండి పాద పీఠం అందజేశారు. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు వడపప్పు, పానకం, ప్రసాదాలు పంచిపెట్టారు. మధ్యాహ్నం 1500 మంది భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి నగర వీధుల్లో సాయినాథుని ఊరేగింపు ఘనంగా చేపట్టారు. మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, దుర్గం శ్రీనివాస్‌రెడ్డి, మర్దం శివ, సి.రమేష్, పి.విజయలక్ష్మి, టి.బాలకృష్ణ, కె.హరిబాబు, బి.కళావతి, ఎ.శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.


సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారు, ఆంజనేయ స్వామి వేషధారణలో కళాకారులు



ప్రసాదం పంచి పెడుతున్న ఆపస్ నాయకులు


రుయా వద్ద అన్నదానం చేస్తున్న శాంత స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు


మెటర్నిటీ వద్ద పేదలకు అల్పాహారం పంపిణీ


సంజయ్ గాంధీ కాలనీలో శ్రీసీతారాముల కల్యాణం




భక్తులు అందజేసిన వెండి పాద పీఠం, వెండి పంచ హారతి పళ్లెం

జనసేన అత్యుత్సాహం



నగరంలోని బాలాజీ కాలనీ నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు జనసేన నేతలు ర్యాలీ నిర్వహించారు. అందులో కొందరు యువకులు అనుమతి లేని బాణాసంచా రాకెట్లు కాలుస్తూ అలజడి చేశారు. అవి చేతిలో నుంచి అదుపు తప్పి గాంధీ రోడ్డు, నాలుగు కాళ్ల మండపం వద్ద జన సంచారంలో పడడంతో భయాందోళనకు గురయ్యారు, కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. విధుల్లో ఉన్న ట్రాఫిక్ హోమ్‌గార్డ్, స్థానికులు వారించినా వినకుండా బాణా సంచా కాల్చారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్లుప్తంగా

గ్యాస్ ఫైర్స్‌తో అప్రమత్తంగా ఉండాలి



గ్యాస్ ఫైర్స్‌పై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పాకాల: మహిళలు వంట గదిలో తరచూ సంభవించే గ్యాస్ ఫైర్స్‌తో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఎఫ్‌ఓ గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం రవి అపార్ట్‌మెంట్ వద్ద గ్యాస్ ఫైర్స్‌పై స్థానికంగా ఉండే మహిళలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రికల్ ఫైర్స్‌పై కూడా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణ తెలిపే సూచిక కరపత్రాలను కూడా పంచి పెట్టారు. అగ్నిమాపక సిబ్బంది విశ్వనాథం, మనోహరరెడ్డి, రాజేంద్రబాబు, నాగార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారం కోసం కూటమి బరితెగింపు



సమావేశంలో మాట్లాడుతున్న ఆరే అజయ్‌కుమార్

తిరుపతి కల్చరల్: స్వలాభాపేక్ష, వెన్నుపోటు రాజకీయాలు నడుపుతూ నమ్మించి మోసం చేసే దగాకోరు కూటమి నేతలు మరింత బరితెగిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరె అజయ్‌కుమార్, పసుపులేటి సురేష్ ధ్వజమెత్తారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఎక్కడ అభివృద్ధి జరిగినా వక్రబుద్ధితో వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. అధికార దాహంతో రలిగిపోతూ తిరు పతిలో జరిగిన అభివృద్ధిపై, ప్రజా సంక్షేమానికి కృషి చేసిన టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం అని, విస్తారంగా రోడ్లు వేస్తే టీడీఆర్ బాండ్ల స్కాం అని అభివృద్ధిపై అభాండాలు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి మంచితనం, వారు చేసిన అభివృద్ధిని కళ్లారా చూసి ప్రజలంతా కొనియాడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఏంచేస్తారో చెప్పి ఓట్లు అడిగితే మంచిదని కూటమి నేతలకు వారు హితవు పలికారు. లేకుంటే ప్రజా చీత్కారానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం నేతలు కార్తీక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సువర్ణకు డాక్టరేట్



అన్నపురెడ్డి సువర్ణ

తిరుపతి సిటీ: ఎస్వీయూ జంతుశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అన్నపురెడ్డి సువర్ణకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె ఆచార్య కిషోర్ పర్యవేక్షణలో న్యూరోప్రొటెక్టివ్ ప్రాపర్టీస్ ఆఫ్ సీవిడ్ ఆన్ డయాబెటిస్ ఇండ్యూస్డ్ అల్బినో ర్యాట్స్ అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

జగనన్న పాలనలోనే బలిజలకు ఉన్నత స్థానం



నీలం బాలాజీని సత్కరిస్తున్న కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే బలిజలకు ఉన్నత స్థానం లభించిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బలిజ నేత నీలం బాలాజీ అన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా బుధవారం కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి ఆధ్వర్యంలో నీలం బాలాజీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఏళ్ల తరబడి టీడీపీలో ఉండి జెండా మోస్తే కనీస గుర్తింపు లభించలేదని, వైఎస్ ఆర్ సీపీలో బలిజలకు ఉన్నత స్థానం కల్పించారని నీలం బాలాజీ సంతోషం వ్యక్తం చేశారు. తన కుమారుడు అభినయ్‌రెడ్డిని కాదని తిరుపతి కార్పొరేషన్ మొదటి డిప్యూటీ మేయర్ బలిజ కులానికి చెందిన ముద్రనారాయణకు కేటాయించడంలోనే బలిజలపై ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి ఉన్న అభిమానం తెలుస్తుందన్నారు. టీడీపీలో ఉండి బలిజ భవనం కోసం ఎంత ప్రయత్నం చేసినా పట్టించుకోలేదన్నారు. అదే కరుణాకరన్నతో బలిజ భవనం కావాలని అడగగానే వెంటనే చర్యలు తీసుకున్న గొప్ప నాయకుడు అన్నారు. తిరుపతిలో బలిజలకు ఉన్నత స్థానం, ఉన్నత పదవులు కల్పించినంతగా రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. తిరుపతి బలిజలంతా భూమన కుటుంబానికి రుణపడి ఉంటామని, రానున్న ఎన్నికల్లో అభినయ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుని రుణం తీర్చుకుంటామని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేష్‌రాయల్, విడగొట్టి రమణ, లింగరం రమేష్, బాల పాల్గొన్నారు.

సంక్షేమం.. అభివృద్ధే అజెండా

- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించండి
- ఇందిరమ్మ కాలనీలో ప్రతి ఇంటా ఆత్మీయత
- చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

చంద్రగిరి: ప్రతి గడపలో సంక్షేమం, అభివృద్ధే అజెండా... ప్రతి ఇంటా జగనన్న, భాస్కరన్నలకు జేజేలు ... మా చెవిరెడ్డి బిడ్డ మోహిత్‌రెడ్డిని మేమే గెలిపించుకుంటాం .. అంటూ చంద్రగిరి పంచాయతీ ఇందిరమ్మ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి తెలిపారు. చంద్రగిరి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చెవిరెడ్డి లక్ష్మి ఇంటింటికి జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మే 13వ తేదీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే అవకాశం అంటూ



ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా అధ్యక్షురాలు వైఎస్సార్ సీపీలో చేరిక

చంద్రగిరి మండలం బీజేపీ మహిళా అధ్యక్షురాలు హేమలత వైఎస్సార్ సీపీలో చేరారు. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మిని కలిసి ఆమె తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ కండువా వేసి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం పాటుపడుతున్న లత రెడ్డిని చెవిరెడ్డి లక్ష్మి ఈ సందర్భంగా అభినందించారు.





బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలు హేమలతకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్న లక్ష్మి

సమాజ హిత సారథులు జర్నలిస్టులు

తిరుపతి కల్చరల్: నిజానికి దిక్సూచిగా నిలిచి వాస్తవాలను జన బాహుళ్యానికి అందిస్తూ సమాజ హితాన్ని కోరే సారథులు జర్నలిస్టులని రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షుడు, శ్వేత డైరెక్టర్ భూమన్ పిలుపు నిచ్చారు. శ్రీరామ నవమి నాడు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అక్షరానికి అభిషేకం పేరిట బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టుల సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మీడియా రంగంలో పరిశోధనాత్మక జర్నలిజం కనుమరుగవుతోందని, ఒక సంఘటనను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి వార్తలు రాసే విధానం కూడా లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే సమాచారాన్ని సేకరించి వార్తలుగా అందించే విధానం ఎక్కువైందన్నారు. జర్నలిజం విలువలు కాపాడాల్సిన బాధ్యత సీనియర్ జర్నలిస్టులపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెడ్డిప్రసాద్, చిరంజీవి జర్నలిస్టులపై జానపద గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు.

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 8 నుంచి 9 గంటల ఊంజల్ మండపంలో శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. శ్రీరామ నవమి పర్వదినం కావడంతో ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. వేలాది మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణులను దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం భక్తులకు శ్రీవారి సేవకులు పానకం, వడపప్పు ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు పెద్దజీయర్ స్వామివారి మఠం నుంచి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొచ్చిన విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవమూర్తులకు సమర్పించారు. తర్వాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్ సేవ, అనంతరం ఉత్సవమూర్తులను వాహన మండపానికి వేంచేపు చేశారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్ఠించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.





హనుమంత వాహనంపై శ్రీకోదండరామస్వామి, వాహనసేవలో కళాకారుల కోలాటం

శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శం

తిరుపతి ఎడ్యుకేషన్: శ్రీరామచంద్రుని జీవితం అందరికి ఆదర్శ ప్రాయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాలాజీ తెలిపారు. తిరుపతి న్యూఇందిరానగర్‌లోని ఆపస్ ఉపాధ్యాయుల సేవా కేంద్రంలో బుధవారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికులకు పానకం, వడపప్పును ప్రసాదంగా పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం యుగయుగాలకు ఆదర్శమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమోత్తంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, సహాధ్యక్షుడు డాక్టర్ దేవరాజులు, నాయకులు వెంకటేశ్వర్లు, దాము ప్రసాద్‌రాజు, సుభాష్ చంద్రదాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి అన్నదానం

తిరుపతి కల్చరల్: శ్రీరామనవమిని పురస్కరించుకొని శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి వద్ద, అలాగే అలిపిరి వద్ద శ్రీవారి భక్తులకు బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి కుప్పాల హరిప్రియ, సభ్యులు ప్రతాప్ దినేష్‌రెడ్డి, శాంభవి, నక్షత్ర పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

తిరుపతి కల్చరల్: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో నాలుగు కాళ్ల మండపం వద్ద నున్న ఆంజనేయ స్వామివారి ఆలయంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్ద భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సురేష్ స్వామి, గుండాల గోపినాథ్‌రెడ్డి, పద్మనాభన్, తిరుపాల్‌ఆచారి, ఆది గురుస్వామి, మోహన్‌రెడ్డి, మురళి, దీపక్, కోటేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి, మునిరత్నం ఆచారి పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఈ నెల 25 వరకు అవకాశం
- తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే ప్రవేశం
- ఈ నెల 25 నాటికి 25 ఏళ్లు నిండిన వారు మాత్రమే నామినేషన్‌కు అర్హులు
- గుర్తింపు లేని పార్టీలకు 10 మందితో ప్రపోజల్స్ ఉండాలి
- చంద్రగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను గురువారం నుంచి స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి తెలిపారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని రిటర్నింగ్ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో మాత్రమే నామినేషన్లను అందించాల్సి ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, ఆదివారం ఎలాంటి నామినేషన్లు తీసుకోమన్నారు. నామినేషన్ల అప్లికేషన్లు, అఫిడవిట్‌కు సంబంధించిన వాటిపై అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు రిటర్నింగ్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, తహసీల్దార్, ఇద్దరు ఏఎస్‌ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న చంద్రగిరి నియోజకవర్గ ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి

అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే ప్రవేశం

నామినేషన్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. ఆర్‌ఓ కార్యాలయం వద్ద 100 మీటర్లలోపు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అవకాశం ఉందన్నారు. నామినేషన్లను స్వీకరించేందుకు ఆర్‌ఓ చాంబర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని, కేవలం నగదు మాత్రమే స్వీకరిస్తామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి ముందు రోజే బ్యాంక్ అకౌంట్‌ను తప్పనిసరిగా ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. గతంలో సమర్పించిన నామినేషన్, అఫిడవిట్ నమూనాలు పూర్తిగా మారిపోయాయని, కొత్త ఫార్మాట్‌లో వచ్చిన నామినేషన్ పత్రం, అఫిడవిట్‌ను మాత్రమే అభ్యర్థులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

25 ఏళ్లు నిండాలి...

అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి ఈ నెల 25వ తేదీ నాటికి 25 ఏళ్లు నిండిన వారు మాత్రమే పోటీ చేసేందుకు అర్హులని ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. తప్పనిసరిగా రాష్ట్రంలో ఎక్కడైనా ఓటరుగా నమోదై ఉండాలన్నారు. గుర్తింపు ఉన్న పార్టీల అభ్యర్థికి ఒకరు ప్రపోజల్‌గా ఉంటే సరిపోతుందని, గుర్తింపు లేని పార్టీ అభ్యర్థికి మాత్రం 10 మంది ప్రపోజల్స్‌గా ఉండాల్సి ఉంటుందన్నారు. నామినేషన్స్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఆర్‌ఓ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలని సూచించారు.





నామినేషన్లు స్వీకరించేందుకు ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు, హెల్ప్‌డెస్క్

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు, రైల్వే క్వార్టర్స్‌లో సీతారాముల కల్యాణోత్సవం

పాకాల: రైల్వే క్వార్టర్స్‌లోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ పర్వదినాన స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు స్థానికులతోపాటు చుట్టు పక్కల గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

దామలచెరువులో...

దామలచెరువు శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో 100 సంవత్సరాల క్రితం ప్రజ్వలింపజేసిన ధర్మజ్యోతి శతాబ్ది ఉత్సవం సందర్భంగా పవిత్ర గంగా జలంతో అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం తిరుమల తిరుపతి దేవస్థానంవారి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులతో శ్రీరామ కథా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి స్వామి, మురళీస్వామి, శ్రద్ధ ట్రస్ట్ చైర్మన్ రెడ్డెప్ప రెడ్డి, సురేంద్ర, రఘు, గణపతిరెడ్డి, చక్రపాణి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి శ్రీరాములవారి ఆలయాల్లో పచ్చని తోరణాలు, పచ్చని పందిళ్లలో కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. చిన్నగొట్టిగల్లు మండలంలో 63 చోట్ల, ఎర్రావారిపాళెం మండలంలో 76 చోట్ల శ్రీరాములవారి ఆలయాల్లో కళ్యాణోత్సవాలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు.





భాకరాపేటలో శ్రీరాముల వారి కల్యాణం, కల్యాణోత్సవానికి హాజరైన గ్రామ ప్రజలు

అలరించిన నృత్యరూపకం



శ్రీసీతారామచంద్రుల జీవిత గాథ భరత నాట్యం

చంద్రగిరి(తిరుచానూరు): శ్రీరామనవమి పండుగ నేపథ్యంలో తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీరామచంద్రుడి జీవిత చరిత్ర నృత్య రూపకం, గాత్ర కచేరీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన శ్రీనివాసరావు, ధనశ్రీ బృందం ఆధ్వర్యంలో భరత కళాక్షేత్రం సంయుక్తంగా కళాకారులు నిర్వహించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. శ్రీరామచంద్రుడి జననం నుంచి ఆయన పట్టాభిషేకం వరకు జరిగిన ఘట్టాలను 50 మంది చిన్నారులు భరతనాట్యం రూపంలో ప్రేక్షకులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. అదే విధంగా శ్రీసీతా రామచంద్రుల చరిత్రను గాత్ర కచేరీతో అలరించారు. పాటకు తగ్గ అభినయం, హావ భావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను ఏఓ ఖాదర్ వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



గాత్ర కచేరీ చేస్తున్న కళాకారులు

జనసేన అత్యుత్సాహం



నగరంలోని బాలాజీ కాలనీ నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు జనసేన నేతలు ర్యాలీ నిర్వహించారు. అందులో కొందరు యువకులు అనుమతి లేని బాణాసంచా రాకెట్లు కాలుస్తూ అలజడి చేశారు. అవి చేతిలో నుంచి అదుపు తప్పి గాంధీ రోడ్డు, నాలుగు కాళ్ల మండపం వద్ద జన సంచారంలో పడడంతో భయాందోళనకు గురయ్యారు, కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. విధుల్లో ఉన్న ట్రాఫిక్ హోమ్‌గార్డ్, స్థానికులు వారించినా వినకుండా బాణా సంచా కాల్చారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి